# కొత్తగా పుట్టిన శిశువుల్లో ప్రమాదకర చిహ్నాలు

## ప్రమాదకర చిహ్నాలు

- కొత్తగా పుట్టిన వారికి కొన్నిసార్లు ప్రాణాంతకమైన సమస్యలు అభివృద్ధిచెందుతాయి.
- కుటుంబాలు ఈ సమస్యల చిహ్నాల్ని ఆరంభంలోనే గుర్తించాలి మరియు శిశువుని దగ్గరలోని ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. ఆ చిహ్నాలు.

  - శిశువు పాలు చీకడు లేదా రొమ్ము వద్ద బలహీనంగా చీకుతాడు.
  - శిశువు ఏడవడు మరియు /లేదా ఊపిరి తీసుకోవటంలో సమస్య ఏర్పడుతుంది.
  - తాకినప్పుడు శిశువు చల్లగా లేదా వేడిగా ఉంటుంది.
  - అరచేతులు, పాదాల్లో శిశువుకి పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి.
  - శిశువుకి అసాధారణమైన కదలికలు ఉంటాయి (మూర్ఛలు)
  - శిశువు మగతగా ఉంటుంది, ఆహారం లేకుండా చాలా సమయం నిద్రపోతుంది లేదా ఆపకుండా ఏడుస్తుంది.
  - శిశువుకి శరీరంపై చిన్న కురుపులు ఏర్పడతాయి లేదా బొడ్డు ఎర్రబడుతుంది లేదా బొడ్డు నుంచి చీము/రక్తం బయటకు వస్తుంది.




సాధారణ పరీక్షలు మరియు అత్యవసర పరిస్థితి కోసం మీ గ్రామంలో మరియు దగ్గరలో ఆరోగ్య సేవలు లభిస్తాయి.

### మీ శిశువుకి అవసరమైతే ఎవర్ని సంప్రదించాలి

- మీకు దగ్గరలో ఉండే ఆరోగ్య కేంద్రాన్ని ముందుగా గుర్తించండి.
- మీ శిశువుకి అనారోగ్యంగా ఉన్నప్పుడు మీరు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉంది లేదా ఏదైనా వైద్య సిబ్బందిని సంప్రదించాలి.
- అవసరంలో మీకు సహాయపడటానికి గ్రామ స్థాయిలో గుర్తించబడిన సామాజిక ఆరోగ్య కార్యకర్త/అంగన్‌వాడి కార్యకర్తలు అందుబాటులో ఉంటారు.
- తల్లిపాలు ఇవ్వటంలో, శిశువు సంరక్షణ మరియు మీరు లేదా మీ శిశువు అనారోగ్యంగా ఉన్న సమయంలో గుర్తించబడిన సామాజిక ఆరోగ్య కార్యకర్త/అంగన్‌వాడి కార్యకర్తలు మీకు సహాయపడ టానికి సిద్ధంగా ఉంటారు.
- వేక్సినేషన్స్, ఎదుగుదలని పర్యవేక్షించటం మరియు పోషకాహార మద్దతు సేవలు కోసం గ్రామ స్థాయిలో ఉచితంగా పలు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి.

## ఇన్‌ఫెక్షన్స్‌ని నివారించటానికి సాధారణ పరిశుభ్రత



- ❖ కొన్ని సాధారణ పరిశుభ్రత పద్ధతుల్ని అనుసరించటం ద్వారా ఎన్నో ఇన్‌ఫెక్షన్స్ మరియు వ్యాధుల్ని నివారించవచ్చు. చేతులు శుభ్రంగా ఉంచటం, మంచం శుభ్రంగా ఉంచటం, గదిని శుభ్రంగా ఉంచటం, శుభ్రమైన గాలి, శుభ్రమైన నీరు, మరుగుదొడ్డిని శుభ్రంగా ఉంచటం, పరిసరాల్ని శుభ్రంగా ఉంచటం వల్ల తల్లిబిడ్డల్ని చాలా ఇన్‌ఫెక్షన్స్ నుంచి కాపాడవచ్చు.
- ❖ అతిసారం వంటి ఇన్‌ఫెక్షన్స్‌ని నివారించటానికి చేతుల్ని సబ్బుతో కడుక్కోవటం అత్యంత ప్రభావవంతమైన మార్గాల్లో ఒకటి.



- ❖ తల్లిపాలు పట్టటానికి ముందు, ఆహారం వండటానికి, తినే ముందు, శిశువు మల/మూత్రాల్ని శుభ్రం చేసిన తర్వాత లేదా న్యాపీస్ మార్చిన తర్వాత, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత మరియు అదనంగా మీకు అవసరం అనిపించినప్పుడల్లా చేతుల్ని కడుక్కోవాలి.
- ❖ శిశువు ఉండే గదిని శుభ్రంగా ఉంచాలి. శుభ్రమైన దుస్తులు, /దుప్పట్లు/బట్టలు మీకోసం మరియు శిశువు కోసం ఉపయోగించాలి.
- ❖ మీ గోళ్లని శుభ్రంగా ఉంచాలి, పెరిగిన వెంటనే కత్తిరించుకోవాలి. కుటుంబ సభ్యులందరు పరిశుభ్రమైన పద్ధతుల్ని అనుసరించాలి.

**తక్కువ బరువుతో పుట్టిన శిశువులకి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది గనుక ఇప్పుడు సక్రమంగా సంరక్షణ తీసుకోకపోతే తర్వాత బలహీనంగా ఉండిపోయే ప్రమాదం ఉంది. రొమ్ము చీకటంలో వాళ్లకి సమస్య కలగవచ్చు. అటువంటి పరిస్థితిలో, రొమ్ము నుంచి పాలు పిండి చెంచాతో ఇవ్వాలి.**

### అంగన్‌వాడి కార్యకర్త ఖచ్చితంగా నిర్వ హించాల్సిన అంశాలు

- ❖ ఏదైనా ప్రమాదకరమైన చిహ్నాన్ని గుర్తిస్తే, శిశువుని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.
- ❖ ఆసుపత్రికి తీసుకువెళ్లే సమయంలో, శిశువుని సక్రమంగా బట్టలో చుట్టి, వెచ్చగా ఉంచాలి మరియు రవాణా చేసే సమయంలో ఆహారాన్ని కొనసాగించాలి.
- ❖ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి లేదా అంటువ్యాధులతో బాధపడుతున్న వారికి దూరంగా శిశువుని ఉంచాలి.
- ❖ దగ్గరలోని ఉప-కేంద్రం మరియు ఆసుపత్రి గురించి కుటుంబానికి తెలియచేయాలి.
- ❖ తమ కొత్తగా పుట్టిన శిశువు మరియు తల్లి కోసం పలు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయని కుటుంబానికి తెలియచేయాలి.